క్లుప్తంగా

మంత్రుల పర్యటనకు తరలిన నాయకులు



సుందరగిరి నుంచి వెళ్తున్న నాయకులు

చిగురుమామిడి: మండలంలోని అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్‌పార్టీ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో హుస్నాబాద్‌కు తరలివెళ్లారు. హుస్నాబాద్‌లో శుక్రవారం అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమానికి బైక్‌లపై ర్యాలీగా వెళ్లారని పార్టీ మండల అధ్యక్షుడు, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు. హుస్నాబాద్‌కు ఇంజినీరింగ్ కాలేజీ మంజూరు, 250 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన, హుస్నాబాద్ నుంచి కొత్తపల్లి వరకు ఫోర్ లేన్ రహదారి విస్తరణకు అంకురార్పన చేయడం సంతోషించదగిన విషయమన్నారు.

30న యాదవ ఆత్మగౌరవ సభ

శంకరపట్నం: యాదవులకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని యాదవచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గొర్ల ఐలేష్‌యాదవ్ అన్నారు. మండలంలోని కేశవపట్నంలో శుక్రవారం మాట్లాడారు. యాదవ కార్పొరేషన్‌కు రూ.10 వేల కోట్లు కేటాయించాలని, కార్పొరేషన్ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధనకు 30న ఇందిరాపార్కు వద్ద యాదవ ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కొమరయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి రవి, మండల ప్రధానకార్యదర్శి కనవేని తిరుపతిలు పాల్గొన్నారు.

భూమిపూజ



ముగ్గు పోస్తున్న నాయకులు

జమ్మికుంటరూరల్: మండలంలోని మడిపల్లి గ్రామంలో శుక్రవారం ఇందరమ్మ ఇంటి నిర్మాణానికి నాయకులు ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. నాయకులను లబ్ధిదారులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షురాలు తోట స్వప్న, గ్రామశాఖ అధ్యక్షుడు ఉప్పలు సాంబశివరెడ్డి, నాయకులు కాయిత లింగారెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.

పచ్చిరొట్టతో లాభాలు



సాగును పరిశీలిస్తున్న ఏడీఏ, ఏఈవో, రైతులు

హుజూరాబాద్: జీలుగ, పచ్చిరొట్టతో అనేక లాభాలున్నాయని ఏడీఏ సునీత అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధి ఇప్పలనర్సింగాపూర్‌లో సాగును పరిశీలించారు. పచ్చిరొట్ట పూత దశలో కలియదున్నడం వల్ల నేలకు పోషకాలు, సేంద్రియ ఎరువు అందుతుందన్నారు. అనంతరం భాస్వరం, సేంద్రియ ఎరువుల సాగు వివరాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఈవో నిఖిల్, జీకే రైతుమిత్ర సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు స్వామిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

భూ కబ్జాను అడ్డుకోవాలి

చిగురుమామిడి: మండలంలోని రామంచ గ్రామానికి చెందిన కొలిపాక రాజు, కుమార్‌కు చెందిన ఇళ్ల స్థలాన్ని గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఆక్రమించారని తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్‌కుమార్ శుక్రవారం ప్రకటనలో ఆరోపించారు. అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని విక్రయించారని, ఇదే అదునుగా భావించిన మరికొందరు దళితులు, రజకుల భూమి కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. రెవెన్యూ అధికారులు విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఆరోపణలు మానుకోవాలి



తిమ్మాపూర్: మాట్లాడుతున్న లబ్ధిదారులు

గన్నేరువరం: ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అవకతవకలు జరగలేదని, బీఆర్ఎస్ నాయకులు నిరాధార ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మన్మోహన్‌రావు అన్నారు. శుక్రవారం గన్నేరువరంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి మాట్లాడారు.

పార్టీలకు అతీతంగా మంజూరు

తిమ్మాపూర్: ఇళ్ల మంజూరులో అవకతవకలు జరగలేదని, పార్టీలకు అతీతంగా అర్హులకే ఇళ్లు మంజూరయ్యాయని కాంగ్రెస్ పార్టీ తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు బండారి రమేశ్ స్పష్టం చేశారు. కొత్తపల్లిలోని సాయిరాం గార్డెన్స్‌లో లబ్ధిదారులతో కలిసి శుక్రవారం సమావేశం నిర్వహించారు.

భయం భయంగా ప్రయాణం



శిథిలమైన బ్రిడ్జిపై నుంచి వెళ్తున్న టిప్పర్





పగుళ్లుబారి కూలిపోతున్న బ్రిడ్జి పైనుంచి భయం భయంగా ప్రయాణం చేస్తున్న వాహనదారులు

శంకరపట్నం: మండలంలోని మెట్‌పల్లి గ్రామ శివారులో పగుళ్లు ఏర్పడి, కూలిపోతున్న బ్రిడ్జి పైనుంచి ప్రయాణికులు, వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయం భయంగా ప్రయాణం చేస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి మెట్‌పల్లి మీదుగా ఇసుక లారీలు వెళ్తుండటంతో వాగుపై నిర్మించిన బ్రిడ్జి ధ్వంసమవుతోంది. వానాకాలంలో భారీ వర్షాలకు బ్రిడ్జిపై నుంచి వరదనీరు ప్రవహిస్తుందని, ఆ వరద ప్రవాహానికి బ్రిడ్జి పూర్తిగా కూలిపోయే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. అదే జరిగితే రాకపోకలు నిలిచిపోతాయని సంబంధిత అధికారులు ఇకనైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

స్వచ్ఛతలో భాగస్వాములవ్వాలి



ప్రశంసా పత్రాలు అందజేస్తున్న కమిషనర్ సమ్మయ్య

హుజూరాబాద్: స్వచ్ఛ హుజూరాబాద్‌లో విద్యార్థులు భాగస్వాములవ్వాలని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాకతీయకాలనీలో వందరోజుల ప్రణాళికలో భాగంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. అనంతరం మాంటిస్సోరి పాఠశాలలో విద్యార్థులకు పరిసరాల శుభ్రత, తడి, పొడిచెత్త వేరుచేసే విధానాలపై అవగాహన కల్పించి వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం గీతాషాజు, డైరెక్టర్ షాజు థామస్, మున్సిపల్ అధికారులు ఉన్నారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన సీపీ



వివరాలు తెలుసుకుంటున్న సీపీ గౌస్ ఆలం

గన్నేరువరం: గన్నేరువరం పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం కరీంనగర్ సీపీ గౌస్ ఆలం తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ శాశ్వత భవన నిర్మాణానికి కేటాయించిన ఎకరం పది గుంటల భూమిని పరిశీలించారు. పలు కేసుల్లో పట్టుబడిన్న వాహనాల వివరాలను తెలుసుకున్నారు. సిబ్బందికి అందించిన రెయిన్ జాకెట్ కిట్లను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్‌లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించార. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ శుభం నగరాలే, తిమ్మాపూర్ సర్కిల్ సీఐ సదన్‌కుమార్, గన్నేరువరం ఎస్సై నరేందర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు విద్యుత్ మరమ్మతు చేయొద్దు



పొలంబాటలో ఎస్ఈ రమేశ్‌బాబు, రైతులు

శంకరపట్నం: విద్యుత్ సమస్యలు ఏర్పడితే రైతులు మరమ్మతు చేయొద్దని ట్రాన్స్‌కో ఎస్ఈ రమేశ్ బాబు సూచించారు. మండలంలోని కొత్తగట్టు గ్రామంలో శుక్రవారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయబావులకు విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని, లూజ్ లైన్లు, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్‌లైన్లను సిబ్బంది దృష్టికి తీసుకురావాలన్నారు. వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని, కెపాసిటర్లతో లాభదాయకమని, సమస్యలపై విద్యుత్ సిబ్బంది స్పందించకుంటే టోల్ ఫ్రీ 1912 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. డీఈ ఉపేందర్, ఏఈ రఘు, లైన్‌ఇన్‌స్పెక్టర్ కృష్ణ పాల్గొన్నారు.



సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి

రవీందర్, ఆర్అండ్‌బీ డీఈ, సెల్ నంబర్: 94408 18419

జమ్మికుంట: మున్సిపల్ పరిధి కొత్తపల్లి నుంచి ధర్మారం వైపు వెళ్లే డబుల్ రోడ్డుపై అక్కడక్కడ ప్రమాదకరంగా గుంతలు ఏర్పాడ్డాయి. వర్షాకాలంలో ప్రమాదాల బారినపడతామని వాహనదారులు, ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై గుంతల పూడ్చివేత చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

సంక్షిప్త వార్తలు

● **సదుపాయాలు కల్పించాలి**

హుజూరాబాద్: గవర్నమెంట్ జూనియర్ కళాశాలల్లో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారావు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మాట్లాడారు. కళాశాలలకు దూర ప్రాంతాల నుంచి విద్యార్థులు వస్తున్నారని, మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు. పెండింగ్ ఫీజు బకాయి, స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలన్నారు.

● **పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు**

మానకొండూర్: మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు రసమయి బాలకిషన్‌ను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే నట్టేట ముంచాడని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తుందని, పార్టీలకు అతీతంగా ఇళ్లు మంజూరు చేసిందని, లేనిపోని ఆరోపణలు చేస్తే లబ్ధిదారులే బుద్ధి చెబుతారని అన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు పేదలకు చేసిందేమి లేదని ఆరోపించారు. అనర్హులకు ఇళ్లు మంజూరైనట్టు నిరూపించాలని, బురదజల్లే మాటలు మాట్లాడితే ఆటలు సాగవని హెచ్చరించారు. పార్టీలకు అతీతంగానే ఇళ్లు మంజూరు చేశారని, డబ్బులు ఎవరూ అడగలేదని లబ్ధిదారులు తెలిపారు.

● **రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు**

శంకరపట్నం: మండలంలోని మెట్‌పల్లి గ్రామంలో రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన సముద్రాల అనిల్(21)కు గాయాలయ్యాయని 108 సిబ్బంది తెలిపారు. లింగాపూర్‌లో బంధువు ల అంత్యక్రియలకు అనిల్ హాజరై తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింఇ. స్థానికులు 108కు సమాచారం అందించడంతో ఈఎమ్‌టీ సతీష్‌రెడ్డి ప్రథమ చికిత్స చేసి హుజురాబాద్ ఆస్పత్రిలో చేర్పించారు.

● **ముందస్తు అరెస్టు**

మానకొండూర్: పంచాయతీ కార్మికుల కు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని ఈ నెల 27న చలో హైదరాబాద్ పంచాయతీరాజ్ కమిషనరేట్ ఎదుట నిర్వహించే ధర్నాకు వెళ్లకుండా మానకొండూర్ మండల జీపీ సిబ్బందిని పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పాల్గొన్నారు.

● **స్టేడియం ఏర్పాటుపై వినతి**

హుజూరాబాద్: మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యను బీజేపీ నాయకులు శుక్రవారం కలిశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో స్టేడియం ఏర్పాటుపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వినతిపత్రం సమర్పించారు. స్టేడియం నిర్మిస్తే స్థానిక క్రీడాకారులకు మేలు జరుగుతుందన్నారు. స్టేడియం నిర్మాణం, తదితర అంశాలపై చర్చించారు.

● **పోలీసుల తనిఖీ**

చొప్పదండి: పట్టణంలో మాదకద్రవ్యాల నియంత్రణపై బస్టాండ్, కిరాణాషాపులను శుక్రవారం ఎస్ఐ నరేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో నార్కొటిక్స్, డాగ్‌స్క్వాడ్ బృందం సభ్యులు తనిఖీ చేశారు. డ్రగ్స్ సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, మత్తుపదార్థాల రవాణాపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

● **వైద్య శిబిరం**

జమ్మికుంట: పట్టణంలోని కేశవపూర్ కేజీబీవీలో వావిలాల పీహెచ్‌సీ డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఆరోగ్య సమస్యలున్న 34 మంది విద్యార్థులకు పరీక్షలు చేసి, మందుల పంపిణీ చేశారు. అనంతరం వ్యక్తిగత, పరిసరాల శుభ్రత, రక్తహీనత, సీజనల్ వ్యాధులపై అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

● **పోస్టర్ ఆవిష్కరణ**

జమ్మికుంట: పట్టణంలోని పాత వ్యవసాయమార్కెట్ ఆవరణలో శుక్రవారం మాదిగ ఆత్మీయ సమ్మేళనం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. 29న అల్గునూర్‌లోని ఏఎంఆర్ ఉన్నతి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే సమ్మేళనాన్ని హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలకు చెందిన మాదిగలు, మేధావులు, ప్రజా ప్రతినిధులు, యువకులు, విద్యార్థులు విజయవంతం చేయాలని కోరారు.

● **రాష్ట్ర అభివృద్ధిలో బీజేపీ కీలక పాత్ర**

మానకొండూర్: బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందు దొందేనని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, కేంద్ర ఫిల్మ్ సెన్సార్ సభ్యుడు రంగు భాస్కరాచారి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం మాట్లాడారు. మానకొండూర్‌లో గురువారం బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు భయానకర పరిస్థితి సృష్టించారని, పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పేదలకు ఇళ్లు కట్టించలేక పోయిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను మరిచిందన్నారు. ఉపాధిహామీ, ఉచిత బియ్యం, ఇళ్ల నిర్మాణాల్లో కేంద్రం వాటా ఉందని, తెలంగాణ అభివృద్ధిలో బీజేపీ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

● **క్షీరాభిషేకం**

ఇల్లందకుంట: ఆరుగాలం కష్టపడే రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగానే తొమ్మిది రోజుల్లో రూ.తొమ్మిది వేలకోట్లు రైతుల ఖాతాల్లో వేసిందని రైతుల కుటుంబాల్లో ఆనందం నింపిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం కాంగ్రెస్ నాయకుడు గడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఐలయ్య, సునీల్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

నిధులు మంజూరు చేయాలి



శివాలయం

ఇల్లందకుంట: మండల కేంద్రంలోని చెరువు సమీపంలో చిన్నకోమిటిపల్లికి వెళ్లే దారిలో కాకతీయులు నిర్మించిన అతిపురాతన శివాలయం శిథిలావస్థలో ఉంది. ఆలయం గర్భగుడిలో శివలింగం ఎదుట జీవకళ ఉట్టిపడే నంది విగ్రహం దర్శనమిస్తుంది. ఆలయం కూలిపోయే దశకు చేరుకుందని, దాతల సహకారంతో పునర్నిర్మాణ పనులు ప్రారంభించారు. అలాగే పాలకులు, నాయకులు ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించాలని కోరుతున్నారు.



ఆదాయం లెక్కిస్తున్న సేవాసమితి సభ్యులు

ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం లెక్కించారు. మూడునెలల్లో భక్తుల నుంచి రూ.1,32,451 ఆదాయం వచ్చిందని ఆలయ ఈఓ రాజ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం హుస్నాబాద్ గోమాత సేవా సమితి సభ్యులు, భక్తులు లెక్కింపులో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాదాయ సహాయ కమీషనర్ పాము సత్యనారాయణ, ఆలయ చైర్మన్ శంకరయ్య, ధర్మకర్తల మండలి సభ్యులు గందె రాజయ్య, పూల లచ్చిరెడ్డి, ఎనగందుల శారద, జీల సంపత్, ఆలయ రికార్డు అసిస్టెంట్ బూట్ల కవిత, ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు, పలువురు పాల్గొన్నట్లు రాజ్‌కుమార్ తెలిపారు.

సన్మానం



జమ్మికుంట: కేడీసీసీ బ్యాంక్ జమ్మికుంట మేనేజర్ మాధవి రైతులకు చేసిన సేవలు అభినందనీయమని బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిళి రమేష్ అన్నారు. సైదాపూర్‌కు బదిలీపై వెళ్తున్న మేనేజర్‌కు వీడ్కోలు, సన్మాన సమావేశం నిర్వహించారు. ధర్మారం పీఏసీసీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, తనుగుల చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, మార్కెట్ మాజీ చైర్మన్ పొన్నేని సత్యనారాయణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు

జమ్మికుంట: పట్టణంలో కృష్ణవేణి విద్యా సంస్థ పేరుతో కాకతీయ బ్రిలియంట్ విద్యాసంస్థను నిర్వహిస్తున్నారని, 2024–25 సంవత్సరానికి 698 మంది విద్యార్థులను అడ్మిషన్ చేసుకొని, దోపిడీకి పాల్పడుతున్నారని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్‌కు పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం గురువారం ఫిర్యాదు చేశారు. యూ డయాస్ ప్రభుత్వ ఆమోదిత వెబ్ సైట్‌లో కృష్ణవేణి పాఠశాల పేరుతో ఉండగా బోర్డు, దుస్తువులు, వ్యాన్లు మాత్రం కాకతీయ బ్రిలియంట్ పాఠశాల నడుస్తున్నాయని, కలెక్టర్, జిల్లా విద్యాధికారి, జమ్మికుంట ఎంఈవో ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న కాకతీయ విద్యా సంస్థను అధికారులు సీజ్ చేసి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం

గంగాధర: మండలంలోని మల్లాపూర్, నడింపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు శుక్రవారం స్థానిక సంతోషిమాత ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలో శుక్రవారం సభ నిర్వహించారు. సీడీపీవో నర్సింగారాణి వెయ్యిరోజుల ప్రాముఖ్యత గర్భిణులు, బాలింతలకు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రేణుక, ప్రత్యేకాధికారి శివనాగేందర్‌రెడ్డి, కార్యదర్శి సాయికుమార్, అంగన్‌వాడీ టీచర్లు కవిత, రమణ, మాజీ సర్పంచు శంకరయ్య, శైలజ, శ్రీలత, శారద పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. ప్రతి ఇంటిలో అమ్మ బాగుంటేనే కుటుంబం బాగుంటుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ అన్నారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. డయేరియా వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

గంగాధర: గంగధర బస్టాండ్ సమీపంలో ఈ నెల 14న వేములవాడ మండలం నమిలిగుండపల్లి గ్రామానికి చెందిన గోలి వజ్రమ్మ (80)కు మాయమాటలు చెప్పి ఆమె దగ్గర నుంచి బంగారం చోరీ చేసిన సిద్ధిపేటకు చెందిన అల్లెపు కృష్ణ అనే నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. మళ్లీ గంగాధర బస్టాండ్‌లో మహిళ నుంచి బంగారం చోరీ చేసే ప్రయత్నం చేస్తుండగా సీసీ కెమెరాలు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకున్నామని, విచారణలో రాష్ట్రవ్యాప్తంగా అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు గుర్తించామని, నిందితుడి దగ్గర నుండి సుమారు నాలుగు తులాల బంగారం రికవరీ చేశామన్నారు. కేసు దర్యాప్తులో చొప్పదండి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ కుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, గంగాధర ఎస్సై వంశీకృష్ణ, సీసీఎస్ సబ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

కరీంనగర్ కార్పొరేషన్: సుభాష్‌నగర్, అల్గునూర్ ప్రాంతాల్లో అనుమతి లేకుండా నిర్మించిన నిర్మాణాలను పట్టణ ప్రణాళిక అధికారులు, డిస్ట్రిక్ టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం కూల్చివేశారు. అనుమతి లేని కట్టడాలు, నిర్మాణాలను చేపట్టొద్దని, అనుమతికి మించి చేపట్టిన నిర్మాణాలను తొలగిస్తామని అధికారులు హెచ్చరించారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆర్డీవో మహేశ్వర్, ఎంఆర్‌వో ఇ.నరేందర్, కె.శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ ఎంఆర్‌వో పి.శ్రీనివాస్, ఆర్ఐ షరీఫ్, రాబిడ్ హుస్సేన్, ఎండీ బషీర్, డీసీపీ వేణు, ఏసీపీ రాజ్‌కుమార్, టీపీఎస్‌లు సంధ్య, తేజస్విని, టీపీబీవో, డీఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



నీరు నిల్వకుండా మరమ్మతు



ఇల్లందకుంట: చిన్నపాటి వర్షానికి మండల కేంద్రంలోని మూడో వార్డు లో పాఠశాలకు వెళ్లే రోడ్డుపై నీరు నిలుస్తోంది. దీంతో విద్యార్థులు, గ్రామస్తులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మే 26న, ఈ నెల 25న 'సాక్షి'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన మాజీ ప్రజాప్రతినిధి దంసాని తిరుపతి శుక్రవారం నీరు నిల్వకుండా రోడ్డుపై మట్టి పోసి తాత్కాలిక మరమ్మతు చేయించారు.

చెల్పూర్‌లో డ్రై డే



నిల్వ నీటిని పారబోయిస్తున్న వైద్య సిబ్బంది

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని చెల్పూర్‌లో శుక్రవారం వైద్యాధికారులు డ్రై డే నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చందు, పీహెచ్‌సీ వైద్యుడు మధు గ్రామంలోని వార్డుల్లో పర్యటిస్తూ ఇళ్లను సందర్శించారు. నిల్వ నీటి వల్ల అనర్థాలు, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాలిన్న జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ ప్రతాప, వైద్య సిబ్బంది ఉన్నారు.

అల్ఫోర్స్‌లో బోనాల ఉత్సవాలు



కొత్తపల్లి: బోనాల పండుగ రాష్ట్రానికి ప్రతీక అని, కుల మతాలకతీతంగా జరుపుకునే పండుగని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో అల్ఫోర్స్ బోనం ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థిని ప్రదర్శించిన భవిష్యవాణి ఆలోచింపజేసింది. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.